## తాటిపర్తిలో ఘనంగా సదర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్

యాచారం, నవంబర్13: మండలంలోని తాటిపర్తి గ్రామంలో ఆదివారం రాత్రి సదర్ ఉత్సవాలను యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాదవులు ఖరీదైన దున్న పోతులను ప్రదర్శించారు. ఈలలు వేస్తూ, నృత్యాలు చేస్తూ దున్న పోతుల విన్యాసాలను ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్యామ మల్లేశ్ మాట్లాడుతూ..సదర్ ఉత్సవాలు సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. యాదవుల ఐక్యతకు సూచికగా సదర్ నిలుస్తుందన్నారు. ఉత్సవాలను మరింత విస్తరింపజేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు శ్రీరామ్ యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ మద్దెల శశికళ, యాదవ సంఘం నాయకులు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బహిరంగభకు భారీగా తరలిరావాలి

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 13 : ఇబ్రహీంపట్నంలో మంగళవారం నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం మధ్యాహ్నం నిర్వహించే బహిరంగ సభకు అన్ని గ్రామాల నుంచి భారీగా కార్యకర్తలు తరలించేందుకు పార్టీ బాధ్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా నిర్వహించే ఈ సభను విజయవంతం చేయాలని కోరారు.

## ఇబ్రహీంపట్నంలో 4 నామినేషన్ల తిరస్కరణ

ఇబ్రహీంపట్నం, నవంబర్ 13ః ఇబ్రహీంపట్నంలో శాసన సభ ఎన్నికల్లో పోటీచేసిన నలుగురు అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించారు. సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంత రెడ్డి ఆధ్వర్యంలో నామినేషన్ల పరిశీలన చేశారు. వివిధ సాంకేతిక కారణాల వల్ల బోడ సామేల్, చింతకింది వీరేశ్, కంబాలపల్లి రవీంద్ర ప్రసాద్, అంబోతు ప్రవీణ్‌ల నామినేసన్లను తిరస్కరించనట్లు ఆర్డీవో తెలిపారు. ఇబ్రహీంపట్నం ఎన్నికల బరిలో 35 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.ఈ నెల 15న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.

## తొమ్మిదేండ్లు దూరమై.. కుటుంబానికి నేడు చేరువై



బ్యాగరి యాదగిరిని నిర్దవెల్లిలోని కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న ఎస్ఐ వరప్రసాద్, పోలీసులు

కేశంపేట, నవంబర్ 13 : 9 ఏండ్ల కింద ఇంటి నుంచి వెళ్లిపోయిన కొడుకు తిరిగి కుటుంబ సభ్యులకు చేరువవడంతో వారి సంతోషానికి అవధల్లేకుండా పోయింది. షాద్‌నగర్ ఏసీపీ రంగస్వామి కథనం ప్రకారం... కేశంపేట మండలం నిర్దవెల్లికి చెందిన బ్యాగరి యాదగిరి 9 ఏండ్ల క్రితం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కన్న కొడుకుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న వృద్ధ తల్లిదండ్రులు కొడుకు కనిపించకపోవడంతో ఆందోళనకు గురై మృతి చెందారు. కుటుంబ సభ్యులు అతడి కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో చివరకు ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో పోలీసులు యాదగిరి కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. మరుగున పడిపోయిన కేసును ఏసీపీ రంగస్వామి నేతృత్వంలో పోలీసులు మరోసారి వెలికితీసి ప్రత్యేక బృందంతో యాదగిరి కోసం వెతికి సఫలీకృతులయ్యారు. ఇంటి నుంచి వెళ్లిపోయిన యాదగిరి కోసం పలు చోట్ల వెతికిన పోలీసులకు అతను హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో గుర్తించి, పట్టుకుని అతడిని కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. 9 ఏండ్ల తరువాత యాదగిరి తిరిగి ఇంటికి చేరుకోవడంతో కుటుంబ సభ్యులు సంతోషంలో మునిగి తేలారు. యాదగిరిని అప్పగించిన పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. యాదగిరి కోసం గాలించి పట్టుకున్న రూరల్ సీఐ లక్ష్మీరెడ్డి, కేశంపేట ఎస్ఐ వరప్రసాద్, క్రైం టీం సభ్యులు శివకుమార్, రమేశ్‌లను ఏసీపీ అభినందించారు.

# మరోసారి ఆశీర్వదించండి

- ప్రతి పక్షాల మాటలు నమ్మొద్దు
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
- బ్రహ్మారథం పడుతున్న ప్రజలు
- నియోజకవర్గంలో జోరుగా గులాబీ దళం ప్రచారం



మంచాల : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి పెద్ద ఎత్తున స్వాగతం పలుకుతున్న ప్రజలు, కార్యకర్తలు

మంచాల, నవంబర్ 13ః ఇబ్రహీంపట్నం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని, మరోసారి ఆశీర్వదించి తనను గెలిపిస్తే జిల్లాలోనే ఇబ్రహీంపట్నాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మంచాల మండలం నోముల, లింగంపల్లి, తాళ్లపల్లి గూడ, చిత్తాపూర్, మంచాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రైతులకు కన్నీళ్లే మిగులనున్నాయని అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి నామినేషన్ రోజే ఇతర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన గుండాలచే రాళ్ల దాడి చేయించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు చీరాల రమేశ్, బహదూర్, ఎంపీపీ నర్మద, నాయకులు ఏర్పుల చంద్రయ్య, బుస్సు పుల్లారెడ్డి, జగన్‌రెడ్డి, నాగరాజు గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్, బాల్‌రాజ్, పల్నాటి ప్రభాకర్, చింతకింది వీరేశం, గంట విజయ్, కందాల శ్రీశైలం, రావుల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వివిధ గ్రామాల్లో జోరుగా ఇంటింటి ప్రచారం..**



యాచారం: ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి భాష

ఇబ్రహీంపట్నంరూరల్, నవంబర్ 13 : మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మరోసారి అధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి సాధ్యమని ఇబ్రహీంపట్నం ఎంపీపీ కృపేశ్, వైస్‌ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎలిమినేడు, రాయపోల్, ముకునూరు, కప్పాడు, తుర్కగూడ, పోచారం, నాగన్‌పల్లి, నెర్రపల్లి, కర్ణంగూడ, చర్లపటేల్‌గూడ గ్రామాల్లో ఎమ్మెల్యేకు మద్దతుగా ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహిస్తున్నారు. దండుమైలారం గ్రామంలో సర్పంచ్ రవణమోని మల్లీశ్వరి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి సాధించిందని, మరోసారి పట్టం కడితే మరింత మెరుగుపడుతోందని తెలిపారు.

**మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపును ఆపలేరు**

యాచారం : కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా ఎమ్మెల్యేగా మంచిరెడ్డి కిషన్‌రెడ్డి గెలుపును ఆపలేరని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాచ్ఛ భాష అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. మండలంలో బీఆర్ఎస్‌కు భారీ మెజార్టీ తీసుకొచ్చేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. మండలంలోని కొత్తపల్లి, నల్లవెల్లి, మంథన్‌గౌరెల్లి, ధర్మన్నగూడ, యాచారం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, హబీబుద్దీన్, ఎంపీటీసీ శివలీల, నాయకులు కిషన్, బోడ కృష్ణ, మక్కపల్లి శ్రీనివాస్, కలకొండ బీరప్ప, దోస మహేశ పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం**

పెద్దఅంబర్‌పేట : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యమని పార్టీ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షుడు అనంతుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ 18వ వార్డు పరిధిలోని జీవీఆర్ కాలనీలో సోమవారం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్ని కాలనీల్లో మౌలిక వసతులు కల్పించారని తెలిపారు. మరోసారి కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పరశురాంనాయక్, బీఆర్ఎస్ నాయకులు రావుల గోపాల్ గౌడ్, లక్ష్మణాచారి, భూషణం, రాజు పాల్గొన్నారు.

**అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

ఆదిబట్ల : అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్వకోలు రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ గ్రామంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. వివిధ పార్టీలకు చెందిన 150 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వనం శ్రీను, కోల నాగేశ్, మహేందర్, బీఆర్ఎస్ నాయకులు బాబు, నారాయణ, రవీందర్, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.

**కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం**

కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కూతురు శీతల్‌రెడ్డి, కోడలు మౌనిక మున్సిపాలిటీలోని బొంగుళూరు, గంగానగర్‌కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కోరే కళమ్మ, బీఆర్ఎస్ నాయకులు పాయిళ్ల తిరుమల్‌రెడ్డి, రాజేశ్‌గౌడ్, బాల్‌రాజ్ ,ప్రసాద్ పాల్గొన్నారు.



ఆదిబట్ల : బొంగుళూరులో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కూతురు, కోడలు



ఇబ్రహీంపట్నంరూరల్ : ఎలిమినేడులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ



పెద్దఅంబర్‌పేట: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు